క్లుప్తంగా

ఘనంగా గ్రామదేవతల విగ్రహ ప్రతిష్ఠ


కరపత్రాలు విడుదల చేస్తున్న నాయకులు

శివ్వంపేట(నర్సాపూర్): మండల పరిధిలోని పోతులబోగూడ గ్రామంలో పోచమ్మ, ముత్యాలమ్మ ఆలయాల విగ్రహాల ప్రతిష్ఠ మహోత్సవ కరపత్రికలను మంగళవారం ఎంపీటీసీ సత్తిరెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కృష్ణారావు ఆవిష్కరించారు. పోతులబోగూడ గ్రామంలో దాతల సహాయంతో ఆలయ నిర్మాణ పనులు నిర్వహించారు. ఈ నెల 20 నుంచి 23 వరకు దేవతామూర్తుల విగ్రహాల ప్రతిష్ఠ జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఆలయ నిర్మాణానికి ఆర్థికసాయం చేసిన ఎంపీటీసీ సత్తిరెడ్డిని ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్‌గౌడ్, పెంటాగౌడ్, నర్సింలు, బాలేశ్, కృష్ణయ్య, బాబు, ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాల్లో మెరుగైన విద్య


విద్యార్థిని సన్మానిస్తున్న జెడ్పీటీసీ రమేశ్

అల్లాదుర్గం(మెదక్): ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన విద్య అందిస్తున్నట్లు అందోల్ జెడ్పీటీసీ రమేశ్ చెప్పారు. మంగళవారం అల్లాదుర్గం మండలంలోని ముస్లాపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థి శ్రీనివాస్ 10 జీపీఏ సాధించడంతో అతన్ని జెడ్పీటీసీ రమేశ్ సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం విద్యాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తుందన్నారు. మన ఊరు – మన బడి కింద కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేస్తుందన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం


నవీన్‌గుప్తాను సన్మానిస్తున్న తండా వాసులు

శివ్వంపేట(నర్సాపూర్): మండల పరిధిలోని బిక్యాతండాలో జగదాంబ సేవాలాల్ ఆలయ నిర్మాణానికి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్‌గుప్తా లక్ష విరాళం మంగళవారం ప్రకటించారు. తండాలో నిర్మించతలపెట్టిన జగదాంబ ఆలయ నిర్మాణానికి నిధుల కొరతతో పనులు నిలిచిపోయాయి. ఈ విషయం నవీన్‌గుప్తా దృష్టికి తీసుకెళ్లడంతో ఆలయ నిర్మాణానికి లక్ష రూపాయల విలువ చేసే ఇటుక, సిమెంట్ అందజేస్తానని హామీ ఇచ్చారు. ఆలయ నిర్మాణ పనులు ప్రారంభించి త్వరగా పూర్తి చేయాలని నిర్వాహకులకు సూచించారు. ఈ సందర్భంగా తండా వాసులు నవీన్‌గుప్తాని సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు కొడకంచి శ్రీనివాస్‌గౌడ్, వెంకటేష్, అంజయ్య, గణేశ్, రవిగౌడ్, గణేశ్‌గౌడ్, మోహన్‌నాయక్, రమేశ్‌నాయక్, కిషన్, టొర్య తదితరులు ఉన్నారు.

యోగా కేంద్రం షెడ్ నిర్మాణానికి స్థల పరిశీలన


స్థలాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని వెల్మకన్నలో యోగా కేంద్రం షెడ్ నిర్మాణానికి గ్రామంలోని హోమియో ఆస్పత్రి డాక్టర్ ప్రేమ్ కుమార్, ఇన్‌చార్జ్ సర్పంచ్ రాజేందర్ గ్రామస్తులు మంగళవారం స్థలాన్ని పరిశీలించారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఆయుష్ హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్‌లో భాగంగా జిల్లాలో 14యోగా కేంద్రాలను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. వెల్మకన్న గ్రామ హోమియో ఆస్పత్రి ఉండటంతో ఇక్కడ సైతం యోగా కేంద్రం షెడ్ మంజూరు అయినట్లు వారు తెలిపారు. దీంతో గ్రామంలోని సూరమ్మ బొంద ప్రాంతంలో స్థలాన్ని పరిశీలించారు. త్వరలో నిర్మాణం పనులు చేపట్టనున్నట్లు సర్పంచ్ తెలిపారు. గ్రామస్తులు పాల్గొన్నారు.

పరామర్శ

రామాయంపేట(మెదక్): దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు కత్తి కార్తీకగౌడ్ మంగళవారం నార్సింగిలో పర్యటించి పలు నిరుపేద కుటుంబాలకు ఆర్థికసాయం అందజేశారు. ఈ మేరకు ఆమె బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఆమెవెంట పార్టీ మాజీ ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీనివాసరావు, నార్సింగి పట్టణాధ్యక్షుడు జానీ, మైనారిటీ అధ్యక్షుడు అబ్దుల్ కుర్షీద్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రవీంద్ర, ప్రవీణ్‌రెడ్డి, తదితరులున్నారు.

రోడ్డెక్కిన అన్నదాతలు

వెల్దుర్తిలో లారీల అడ్డగింత

● శివ్వంపేటలో రాస్తారోకో


శివ్వంపేట(నర్సాపూర్): తూప్రాన్ - నర్సాపూర్ రోడ్డుపై రాస్తారోకో చేస్తున్న రైతులు


వెల్దుర్తి(తూప్రాన్): వెల్దుర్తిలో ముళ్ల కంచె వేసి ఆందోళన చేస్తున్న రైతులు

వెల్దుర్తి(తూప్రాన్): ధాన్యం తూకం పూర్తయినా లారీల కొరతతో ట్రాన్స్‌పోర్ట్ నత్తనడకన జరుగుతుండడంతో ఆగ్రహించిన అన్నదాతలు రోడ్డెక్కారు. వెల్దుర్తి పీఏసీఎస్ కొనుగోలు కేంద్రం ఎదుట మంగళవారం ధర్నాకు దిగారు. వెల్దుర్తి మెదక్ ప్రధాన రహదారిపై ముళ్ళకంచె వేసి ప్రజాప్రతినిధులు, సొసైటీ సభ్యులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఇప్పటికే వర్షాలతో పంటలు నష్టపోయామని, ఉన్న పంటను కేంద్రాలకు తీసుకువస్తే అధికారుల నిర్లక్ష్యంతో కొనుగోళ్లు సక్రమంగా జరగడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు స్పందించి లారీల కొరత తీర్చి త్వరగా ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని డిమాండ్ చేశారు.

రాస్తారోకో..

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలోని రెడ్యా తండాలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని రైతులు డిమాండ్ చేశారు. మంగళవారం తూప్రాన్ – నర్సాపూర్ హైవే చండి గ్రామం వద్ద రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేపట్టారు. కేంద్రం లేకపోవడంతో వేరే చోటకు ధాన్యం తీసుకెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నామన్నారు. సంబంధిత అధికారులు హామీ ఇస్తేనే రాస్తారోకో విరమిస్తామని స్పష్టం చేశారు. పోలీసులు వచ్చి నచ్చజెప్పినా వినిపించుకోలేదు. తహసీల్దార్ శ్రీనివాస్, పీఏసీఎస్ సీఈఓ మధు రైతులతో మాట్లాడి.. త్వరలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

కేంద్రంలోనే ధాన్యం బస్తాలు..


ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఉంచిన బస్తాలు

చిలప్‌చెడ్(నర్సాపూర్): లారీలు రాకపోవటంతో కొనుగోలు కేంద్రాల వద్దనే ధాన్యం బస్తాలు ఉండిపోయాయి. దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. 25 రోజుల నుంచి లారీలు లేకపోవటంతో ధాన్యాన్ని అధికారులు తరలించటం లేదు. రైతులు కొనుగోలు కేంద్రాల వద్దనే నిరీక్షిస్తున్నారు. మండలంలోని గంగారం, శీలంపల్లి, అంతారం, గణ్యతండాల్లో అధికారులు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇప్పటి వరకు అధికారులు ధాన్యాన్ని సేకరించి సంచుల్లో నింపి ఉంచారు. తూకం వేసిన ధాన్యం బస్తాలను మిల్లులకు తరలించటంలో అధికారులు విఫలమవుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఐకేపీ అధికారులు స్పందించి ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని రైతులు వేడుకుంటున్నారు. గతంలో జిల్లా అధికారులు వచ్చి కేంద్రాలను సందర్శించినా ఫలితం లేకుండా పోయిందని రైతులు ఆరోపిస్తున్నారు. లారీలు సకాలంలో రాకపోవటంతో ఈ సమస్య ఏర్పడిందని, ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు వివరించామని, అధికారులు స్పందించి లారీలు వచ్చేలా చర్యలు తీసుకుంటే ఈ సమస్య పరిష్కారమవుతుందని ఐకేపీ ఏపీఎం ప్రేమలత తెలిపారు.

కార్యకర్తలే పార్టీకి పునాది

అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే క్రాంతికిరణ్

రేగోడ్(మెదక్): బీఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే పునాది అని అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ అన్నారు. మండల కేంద్రం రేగోడ్‌లో మంగళవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. పార్టీ నాయకుడు జి.చంద్రశేఖర్ ఎమ్మెల్యేకు భారీ గజమాలతో సత్కరించారు. అండేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ, పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజాసేవ చేసేందుకే తాను రాజకీయాల్లోకి వచ్చానని అన్నారు. మీ అందరికి అందుబాటులో ఉండి ప్రతీ సమస్యను పరిష్కరిస్తానని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సైనికుడిలా పని చేయాలన్నారు. కార్యక్రమంలో వట్‌పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ రజినీకాంత్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు రవీందర్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రమేశ్, సర్పంచ్ నర్సింలు, ఎంపీటీసీ నర్సింలు, పీఏసీఎస్ చైర్మన్ రాజుయాదవ్, నియోజకవర్గ నాయకులు జగన్మోహన్‌రెడ్డి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎల్లమ్మ కల్యాణం


సునీతారెడ్డిని సన్మానిస్తున్న సభ్యులు

నర్సాపూర్ రూరల్: మండలంలోని కాజీపేటలో ఎల్లమ్మ ఆలయంలో మంగళవారం ఎల్లమ్మ కల్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ కల్యాణంలో రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గౌడ సంఘం సభ్యులు ఆమెను సన్మానించారు. సాయంత్రం అమ్మవారి బోనాల ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో సుధాకర్‌రెడ్డి, యాదగిరిగౌడ్, మహిపాల్‌రెడ్డి, గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలి


మాట్లాడుతున్న ఎంపీడీఓ శంకర్

అల్లాదుర్గం(మెదక్): గ్రామాలన్ని వంద శాతం పరిశుభ్రంగా ఉంటే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని ఎంపీడీఓ శంకర్ అన్నారు. మంగళవారం అల్లాదుర్గంలో రేగోడ్, అల్లాదుర్గం మండలాలకు చెందిన సర్పంచ్, కార్యదర్శులు, ఉపాధిహామీ టీఏ, ఎఫ్‌ఏలకు ఒకరోజు స్వచ్ఛభారత్‌పై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరు మరుగుదొడ్లు వినియోగించుకోవాలని, మురికి నీరు రోడ్లపై ప్రవహించకుండా ప్రతీ ఇంటి ఎదుట ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలన్నారు. స్వచ్ఛభారత్ పథకాలను సద్వినియోగం చేసుకుంటే ప్రజలకు ఏలాంటి వ్యాధులు దరిచేరవన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సయ్యద్, సర్పంచ్ అంజయ్య యాదవ్, ఈజీఎస్ ఏపీఓ నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం స్వచ్ఛభారత్ కార్యక్రమం విజయవంతం కోసం శిక్షణ తరగతులు నిర్వహిస్తుంటే సర్పంచ్‌లు మాత్రం తమకేమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. అల్లాదుర్గం, రేగోడ్ మండలాలకు చెందిన సర్పంచ్‌లకు శిక్షణ తరగతులు నిర్వహిస్తే కేవలం ఇద్దరు, ముగ్గురు సర్పంచ్‌లు హాజరు కావడం గమనార్హం. బాధ్యతగా విధులు నిర్వహించాల్సిన సర్పంచ్‌లు ప్రభుత్వ కార్యక్రమాలపై పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తూ తమకేమి పట్టనట్లు వ్యవహరించడం ఎమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. జిల్లా అధికారుల ఆదేశాలను సర్పంచ్‌లు విస్మరిస్తున్నారు

సామాజిక సేవలు అభినందనీయం

మనోహరాబాద్(తూప్రాన్): మారుమూల గ్రామాల్లో అభివృద్ధికి, సామాజిక సేవలో భాగంగా సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్‌కు చెందిన సితార ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ మండలంలోని పోతారం గ్రామానికి ఫ్రీజర్(చనిపోయిన వారి మృతదేహాన్ని భద్రపరిచే ఫ్రీజర్)ను ఎమ్మెల్యే మదన్‌రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ యాదగిరిరెడ్డి, ఎంపీఓ లక్ష్మీనర్సయ్య, నర్సాపూర్ ఆత్మకమిటీ చైర్మన్ వెంకట్‌రెడ్డి, శివ్వంపేట్ పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, జిల్లా కోఆప్షన్ సభ్యులు మన్సూర్, ఇన్‌చార్జ్ సర్పంచ్ వీరేశ్, నాయకులు తదితరులున్నారు.

పార్టీలకతీతంగా అభివృద్ధి చేసుకోవాలి


కల్యాణలక్ష్మి చెక్కులను అందిస్తున్న ఎమ్మెల్యే రఘునందన్‌రావు

చేగుంట(తూప్రాన్): గ్రామాలను పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేసుకోవాలని ఎమ్మెల్యే రఘునందన్ రావు అన్నారు. చేగుంట ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్సీ ఫారుక్‌హుసేన్ కలిసి ఎమ్మెల్యే కల్యాణలక్ష్మి చెక్కులను 48 మంది లబ్ధిదారులకు అందజేశారు. ఎంపీపీ మాసుల శ్రీనివాస్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు మంచికట్ల శ్రీనివాస్, జడ్పీటీసీ ముదాం శ్రీనివాస్, ఎంపీటీసీ వెంకటలక్ష్మి, తహసీల్దార్ లక్ష్మణబాబు ఆయా గ్రామాల సర్పంచ్ ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

● మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ సుభాశ్‌రెడ్డి


పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ సుభాశ్‌రెడ్డి

మెదక్ రూరల్: ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ సుభాశ్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం హవేలిఘనపూర్ మండలం కొచ్చెరువు తండాలో బ్రిడ్జి, గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులను ప్రారంభించారు. సర్పంచ్ మూడవత్ తారీ జెమ్లానాయక్ ఆధ్వర్యంలో తండావాసులు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు పుష్పాలతో స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. బ్రిడ్జి పనులను గడువు లోగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ లావణ్యరెడ్డి, మండలాధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ హనుమంత్ రెడ్డి, సర్పంచ్‌లు శ్రీకాంత్, యామిరెడ్డి, లక్ష్మీనారాయణ, సాయ గౌడ్, సిద్దు యాదవ్, రవి, ఎంపీటీసీ శ్రీనివాస్, మెదక్ మండలాధ్యక్షుడు అంజా గౌడ్, కిష్టయ్య ఉన్నారు.

మెదక్ మున్సిపాలిటీ: పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మెదక్ పట్టణం, హవేళిఘనాపూర్ మండలానికి చెందిన 30 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు లావణ్యరెడ్డి, మున్సిపల్ కమిషనర్ జానకిరామ్ సాగర్, హవేళిఘనాపూర్ తహసీల్దార్ నవీన్‌కుమార్, మున్సిపల్ కౌన్సిలర్లు కిషోర్, జయరాజ్, కో ఆప్షన్ మెంబర్స్ సయ్యద్ ఉమర్, హవేళిఘనాపూర్ మండలాధ్యక్షుడు సీహెచ్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ మంగ పాల్గొన్నారు.

డెంగీ అవగాహన ర్యాలీ


రామాయంపేట(మెదక్): నార్సింగిలో ర్యాలీ తీస్తున్న వైద్య సిబ్బంది

రామాయంపేట(మెదక్): జాతీయ డెంగీ దినోత్సవాన్ని పురస్కరించుకొని నార్సింగిలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వారు ర్యాలీ నిర్వహించారు. ఆస్పత్రి డాక్టర్ రవికుమార్ ఆధ్వర్యంలో కొనసాగిన ఈ ర్యాలీలో డెంగీపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీలు ప్రసన్న, కరుణశ్రీ, సూపర్‌వైజర్లు ఏఎన్ఎంలు, పీహెచ్ఎన్ అలకానంద, ఏఎన్ఎంలు, సిబ్బంది పాల్గొన్నారు.

పెద్దశంకరంపేట(మెదక్): మండల కేంద్రంలో ప్రభుత్వాస్పత్రి ఆధ్వర్యంలో డెంగీ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. వైద్యులు వికాస్ ,సిబ్బంది యాదయ్య, శ్రీదేవి, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

అల్లాదుర్గం(మెదక్): మండల కేంద్రం అల్లాదుర్గం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించిన వారిలో డాక్టర్ అశ్విని, డాక్టర్ సంధ్య, ఆరోగ్య సిబ్బంది కిష్టయ్య, సంతోశ్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఆటల పోటీలు


వెల్దుర్తి(తూప్రాన్): మాసాయిపేటలో కబడ్డీ ఆడుతున్న ఎమ్మెల్యే

నర్సాపూర్: సీఎం కప్ టోర్నమెంట్ పోటీలు మంగళవారం కొనసాగాయి. రెండో రోజు కబడ్డీ పోటీలు నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాల నుంచి ఆరు యువకుల జట్లు, రెండు యువతుల జట్లు పోటీల్లో పాల్గొన్నాయని ఎంపీడీఓ మార్టిన్ లూథర్ చెప్పారు. పెద్దచింతకుంట గ్రామ జట్టు గెలుపొంది మండల స్థాయి కబడ్డీ విజేతగా నిలిచిందని ఆయన వివరించారు.

వెల్దుర్తి(తూప్రాన్): ఉమ్మడి వెల్దుర్తి మండలంలో కొనసాగుతున్న సీఎం కప్ క్రీడాపోటీలను మంగళవారం ఎమ్మెల్యే మదన్‌రెడ్డి సందర్శించారు. మాసాయిపేట, వెల్దుర్తిలో కబడ్డీ పోటీలను ప్రారంభించి యువకులతో కలిసి కాసేపు కబడ్డీ ఆడారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం సీఎం కప్ నిర్వహిస్తుందని, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రమేశ్‌గౌడ్, సర్పంచ్‌లు మధుసూధన్ రెడ్డి, భాగ్యలక్ష్మి ఎంపీటీసీలు కృష్ణారెడ్డి, మోహన్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

చేగుంట(తూప్రాన్): మండలంలో నిర్వహించిన కబడ్డీ పోటీల్లో సోమ్లా నాయక్ తండా జట్టు ప్రథమ స్థానంలో నిలిచింది. కార్యక్రమంలో పీఈటీల సంఘం జిల్లా నాయకుడు, నాగరాజు కోచ్ గణేశ్‌రవికుమార్, పీఈటీలు మంజుల నాగార్జున, గోవర్ధన్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన సీఎం కప్ క్రీడా పోటీలను ఎంపీపీ వినోద ప్రారంభించారు. ఎంపీడీఓ శశిప్రభ, ఎంపీఓ కృష్ణమోహన్, ఎస్ఐ ఎండీ గౌస్, సర్పంచ్‌లు గోపాల్‌రెడ్డి, కవిత పాల్గొన్నారు.

మనోహరాబాద్(తూప్రాన్): మండల కేంద్రంలో నిర్వహించిన కబడ్డీ పోటీల్లో ఎంపీడీఓ యాదగిరి రెడ్డి, తూప్రాన్ పీఏసీఎస్ చైర్మన్ బాలకృష్ణారెడ్డి, సర్పంచ్ మహిపాల్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ జావీద్‌పాషా, నాగులపల్లి సర్పంచ్ భగవాన్‌రెడ్డి తదితరులున్నారు.

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలో రెండో రోజు డీసీసీబీ డైరెక్టర్ గోవర్ధన్‌రెడ్డి పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్, ఎంపీఓ వెంకటేశం, సొసైటీ వైస్‌చైర్మన్ చిన్నంరెడ్డి, ఎస్ఎంసీ చైర్మన్ జగన్, పీడీ రమేశ్, పీఈటీలు మహిపాల్, రాజేందర్, నాయకులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ **కొట్టాలలో నేటి నుంచి సువార్త సభలు**

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలోని ఉసిరికపల్లి పంచాయతీ కొట్టాలలో నేటి నుంచి సువార్త సభలు నిర్వహిస్తున్నట్లు పాస్టర్ కరుణాకర్ తెలిపారు. బుధవారం నుంచి శుక్రవారం వరకు ప్రతిరోజు సాయత్రం 6 నుంచి కొట్టాల చర్చి వద్ద సువార్త సభలు జరుగుతాయని చెప్పారు. మే 19న ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

◆ **ఆర్థికసాయం**

రామాయంపేట(మెదక్): మండలంలోని ఆర్ వెంకటాపూర్ గ్రామ సమీపాన ఉన్న పిట్టలవాడలో ఆత్మహత్యకు పాల్పడ్డ పిట్టల కృష్ణ కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు మంగళవారం ఆర్థికసాయం అందజేశారు. డీసీసీ అధ్యక్షుడు కంఠారెడ్డి తిరుపతి రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు రామచందర్‌గౌడ్, రాష్ట్ర కమిటీ సభ్యుడు మామిళ్ల ఆంజనేయులు, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు శ్యాంసుందర్, మున్సిపల్ కౌన్సిలర్ అనిల్‌కుమార్, పట్టణాధ్యక్షుడు చింతల యాదగిరి నగదును మృతుడి తండ్రికి అందజేశారు. కార్యక్రమంలో మైనారిటీ మోర్చా నియోజకవర్గ అధ్యక్షుడు సుఫీహుస్సేన్, పార్టీ నాయకులు అజయ్‌గౌడ్, శ్రీకాంత్, స్వామీగౌడ్, చంద్రం, తిరుతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

◆ **పాపన్నపేట తహసీల్దార్‌గా గంగా ప్రసాద్**

పాపన్నపేట(మెదక్): పాపన్నపేట తహసీల్దార్‌గా గంగా ప్రసాద్ మంగళవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు.

◆ **మోడల్ స్కూల్‌లో ఇంటర్ అడ్మిషన్లు**

రామాయంపేట(మెదక్): తెలంగాణ మోడల్ స్కూళ్లు, కాలేజీల్లో ఇంటర్ అడ్మిషన్లు ప్రారంభమైయ్యాయని స్కూలు ప్రిన్సిపాల్ అమ్తుల్ జమాల్ అస్రా అన్నారు.

చిన్నశంకరంపేట(మెదక్): మండల కేంద్రంలో తెలంగాణ మోడల్ కాలేజీలో ఇంటర్ ప్రథమ సంవత్సరం అడ్మిషన్లు ప్రారంభమైనట్లు ఇంటర్ కళాశాల ఇన్‌చార్జ్ సిద్దేశ్ తెలిపారు. ఆంగ్ల మధ్యమంలో విద్యను అభ్యసించాలనుకునేవారు ఈ నెల 25 వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు అందించాలని కోరారు.

◆ **విద్యతోనే ఉత్తమ భవిష్యత్**

మెదక్‌జోన్: ఉన్నతమైన భవిష్యత్ కోసం విద్యను ఆయుధంగా మలచుకోవాలని సైకాలజిస్ట్ డైట్ ప్రిన్సిపాల్ రమేశ్ బాబు విద్యార్థులకు సూచించారు. శ్రీనివాస డిగ్రీ కళాశాల విద్యార్థులకు మంగళవారం జిల్లా కేంద్రంలోని భారత్ ఫంక్షన్ హాల్‌లో కళాశాల కరస్పాండెంట్ శ్రీరాములు ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రేరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రతీ నిమిషాన్ని ఆస్వాదిస్తూ ఇష్టపడి చదివితే అత్యున్నత ఫలితాలు సాధించవచ్చన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ధనలక్ష్మి, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

◆ **బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి**

చిలప్‌చెడ్(నర్సాపూర్): ఏపీజీవీ బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆ శాఖ మేనేజర్ చంపాలాల్ ప్రజలకు సూచించారు. చిలప్‌చెడ్ మండలంలోని గుజ్రితండాలో మంగళవారం ఏపీజీవీ బ్యాంకు అధికారులు గ్రామసభను నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ రాజేశ్, బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ మనోజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

◆ **విద్యార్థులు నచ్చిన రంగాల్లో రాణించాలి**



శివ్వంపేట(నర్సాపూర్): విద్యార్థులు వారికి నచ్చిన రంగాల్లో రాణించాలని జెడ్పీటీసీ పబ్బ మహేశ్ గుప్తా అన్నారు. దొంతి గ్రామానికి చెందిన ధనుష్ ఐస్ స్కేటింగ్‌లో రాష్ట్ర స్థాయిలో రెండో బహుమతి గెలుకోవడంపై విద్యార్థిని మంగళవారం అభినందించారు. శివ్వంపేటకు చెందిన విద్యార్థిని రమ్య అధిక మార్కులు సాధించడంతో ఆమెను సన్మానించి రూ.5 వేల నగదు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు పిట్ల సత్యనారాయణ, షేక్‌ఆలీ, ప్రణీత్‌రెడ్డి, భిక్షపతి తదితరులు ఉన్నారు.

◆ **నీటి ఎద్దడి లేదు**

శివ్వంపేట(నర్సాపూర్): శివ్వంపేట పంచాయతీ 12వ వార్డులో నీటి ఎద్దడి లేదని సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గంట పాటు నల్లాల ద్వారా మంజీర నీరు వస్తున్నాయన్నారు. సింగిల్ ఫేజ్ మోటారు పాడైపోయిందని వార్డు సభ్యుడు చెప్పిన చోట దగ్గరలోనే మరో పంచాయతీ బోరుబావిలో ఏర్పాటు చేసిన సింగిల్ ఫేజ్ మోటారు ద్వారా పుష్కలంగా నీరు అందుబాటులో ఉన్నాయని చెప్పారు.

◆ **అండగా ఉంటాం**

శివ్వంపేట(నర్సాపూర్): కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటామని పీసీసీ ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి అన్నారు. మండలంలోని సామ్య తండాకు చెందిన కార్యకర్త మృతిచెందడంతో మంగళవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. పార్టీ మండలాధ్యక్షుడు సుదర్శన్‌గౌడ్, అశోక్, తిరుపతి తదితరులు ఉన్నారు.

◆ **వాహనాలు సమకూర్చిన అధికారులు**

నర్సాపూర్: వడ్లను రవాణా చేసేందుకు అధికారులు మంగళవారం వాహనాలను సమకూర్చారు. మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ చౌదరి, తహసీల్దార్ ఆంజనేయులు కలిసి స్థానిక చౌరస్తా వద్ద వాహనాలు తనిఖీ చేశారు. ఖాళీగా వచ్చిన ట్రాన్స్‌పోర్ట్ వాహనాలు గుర్తించి, వాటిని మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలించేందుకు చర్యలు తీసుకున్నారు.

◆ **విద్యార్థులకు సన్మానం**

నర్సాపూర్: నర్సాపూర్‌లోని తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాలలో పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన పలువురు విద్యార్థులను పాఠశాల, కాలేజీ ప్రిన్సిపాల్ సంగమేశ్వర్ మంగళవారం సన్మానించారు. పాఠశాలకు చెందిన షాదుల్లా రహీం, బాలకృష్ణ, మహ్మద్ తాజొద్దీన్, వడ్ల మహేంద్ర, మహ్మద్ హుస్సేన్‌లను ప్రిన్సిపాల్ సన్మానించారు. నర్సాపూర్‌లోని తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాల, కాలేజీలో చేరేందుకు దరఖాస్తులు తీసుకుంటున్నామని ప్రిన్సిపాల్ సంగమేశ్వర్ తెలిపారు.

◆ **జూన్ 7న గుల్షన్‌క్లబ్ జనరల్‌బాడీ సమావేశం**

మెదక్‌జోన్: జూన్ 7న గుల్షన్ క్లబ్ జనరల్ బాడీ సమావేశం నిర్వహించడానికి క్లబ్‌గౌరవ అధ్యక్షుడు ఆర్డీఓ సాయిరాం మంగళవారం నోటీసు జారీ చేశారు. గుల్షన్ క్లబ్ శాశ్వత సభ్యులు తమ పేరు తండ్రి పేరు ఫోన్ నెంబరు అడ్రస్ గుల్షన్ క్లబ్ కార్యాలయంలో ఇవ్వాలని తెలిపారు.

◆ **సమస్యలు పరిష్కరించాలని వినతి**



శివ్వంపేట(నర్సాపూర్): తమ న్యాయమైన సమస్యలు పరిష్కంచాలని కోరుతూ వీఆర్ఏలు మంగళవారం నర్సాపూర్‌లో ఎమ్మెల్యే మదన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో వీఆర్ఏలు బాలయ్య, సత్తయ్య తదితరులు ఉన్నారు.

◆ **కొనసాగుతున్న దీక్షలు**

రామాయంపేట(మెదక్): రెవెన్యూ డివిజన్ సాధన కోసం రామాయంపేటలో అఖిలపక్షం ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఈదీక్షలు మంగళవారం నాటికి 51 రోజులకు చేరుకున్నాయి.

◆ **ఘనంగా విగ్రహ ప్రతిష్ఠోత్సవం**



తూప్రాన్: మండలంలోని నర్సంపల్లిలో గ్రామంలో పెద్దమ్మ విగ్రహ ప్రతిష్ఠోత్సవం నిర్వహించారు. మంగళవారం నూతనంగా నిర్మించిన ఆలయంలో వేద మంత్రోత్సవాల మధ్య హోమం, విగ్రహ ప్రతిష్ఠ, తదితర పూజలు నిర్వహించారు. సర్పంచ్ సత్యనారాయణ, ఉప సర్పంచ్ నవీన్, వార్డు సభ్యుడు చంద్రయ్య, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

విచారణ షురూ

సాక్షి ఎఫెక్ట్..

నర్సాపూర్: ఫోర్జరీ లైసెన్స్‌తో ప్రైవేట్ బస్సు డ్రైవర్‌గా విధులు నిర్వర్తిస్తున్న ఘటనపై ఆర్టీసీ అధికారులు శాఖపరమైన విచారణ షురూ చేశారు. మంగళవారం 'సాక్షి'లో ఒకరి లైసెన్స్‌తో ఇంకొకరు ఉద్యోగం శీర్షికన వచ్చిన కథనంపై ఆర్టీసీ అధికారులు, పోలీసు శాఖ అధికారులు దృష్టి పెట్టారు. కాగా ఆర్టీసీ అధికారులు స్పందించి.. లైసెన్స్ ఫోర్జరీ విషయంలో కృష్ణపై చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ డిపో సీనియర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మణ్ మంగళవారం సీఐ షేక్ లాల్ మధార్‌కు ఫిర్యాదు చేసేందుకు వెళ్లారు. దీంతో సీఐ స్పందిస్తూ కృష్ణకు సంబంధించిన పూర్తి బయోడెటాతో పాటు మరిన్ని వివరాలు తమకు అందజేయాలని సీఐ ఆర్టీసీ అధికారులకు సూచించారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు పంపిణీ


చెక్కును అందజేస్తున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని ముప్పిరెడ్డిపల్లిలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్‌మెంట్ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి మంగళవారం అందజేశారు. వీరివెంట తూప్రాన్ పీఏసీఎస్ చైర్మన్ బాలకృష్ణారెడ్డి, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు మహేశ్, సర్పంచ్‌లు మహిపాల్‌రెడ్డి, ప్రభావతి, భగవాన్‌రెడ్డి, ఉపసర్పంచ్ కరుణాకర్‌రెడ్డి, నాయకులు తదితరులున్నారు.